# TELUGU TELANGANA (089)
# Class - X    Session 2023-24
# MARKING SCHEME

**TIME: 3hrs**    **MAX. MARKS - 80**

మూల్యాంకన కరదీపిక

## Section – A విభాగము – అ

1. ప్రశ్నల దిగువ నీయబడిన సమాధానములలో సరియైన దానిని గుర్తించి జవాబు పత్రంలో రాయండి.    4X2 = 08

i. D) 1926,మే 19న , సురవరం ప్రతాపరెడ్డి -2 మార్కులు

ii. A) విలేఖరి పని,వ్యాసరచయితల పని,గుమాస్తా పని,ప్రూఫ్ రీడర్ పని-2మార్కులు

iii. B) జాలను నిగ్గు దేల్చే అవకాశాలను విమర్శకులకు కలిగించడం -2 మార్కులు

iv. C) తెలంగాణ ప్రజల్లో కొత్తభావాలను, ఆలోచనలను, చైతన్యాన్ని -2 మార్కులు

(లేదా)

రెండవ గద్యాంశము ప్రశ్నలకు జవాబులు

i. (C) ముందుగా కొన్ని అంశాలపై ప్రశ్నలు తయారు చేసుకోవాలి – 2 మార్కులు

ii. (A) వారి వివరాలను, విశేషాలను తెలుసుకోవటానికి - 2 మార్కులు

iii. (C) ఉద్యోగాల ఎంపికలో అభ్యర్థి ప్రతిభను పరీక్షించడానికి - 2 మార్కులు

iv. (D) ప్రైవసీ - 2 మార్కులు

## Section – B విభాగము – ఆ

2. కింది విషయాన్ని చదివి, అర్థం చేసుకొని, అడిగినట్లుగా ఒక లేఖ రాయండి.

(లేఖారచన)    **1 X 4 = 4**

| |
|---|
| లేఖారచన<br>**తేదీ**, **స్థలము రాసినందుకు** ½ **మార్కు**; **సంబోధన రాసినందుకు** ½ **మార్కు**; **అంశానికి తగిన భావ ప్రకటన** 2 **మార్కులు**; **రాసిన వారి చిరునామా రాసినందుకు** ½ **మార్కు**; **కవరుపై చిరునామా రాసినందుకు** ½ **మార్కు**; **మొత్తం** 4 **మార్కులు** |

12.10.2020,
హైదరాబాదు.

ప్రియమైన రవి,
ఉభయకుశలోపరి.

మనం మన పాఠశాలలో రక్తం యొక్క ఉపయోగాలు చదువుకున్నాం కదా! ఆ రక్తం రోగులకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రాణాలు కాపాడటానికి ఎంతో అవసరం. కాబట్టే రక్తం ప్రాణదాత. అనారోగ్యంతో, రక్తహీనత లేక ఉండవలసిన రక్తం శరీరంలో ఉండక పోవడం జరుగుతుంటుంది. అంతేకాక ఆపరేషన్ల సమయంలో, ప్రమాదాలు జరిగి రక్తం పోగొట్టుకునే సమయంలోనూ వారికి ఎంతో రక్తం అవసరం అవుతుంది. కాబట్టి అట్టి వారికి కావలసిన రక్తం మనలాంటి ఆరోగ్యవంతులైన వారు దానం చేయాలి. అలా చేస్తేనే రోగి పునర్జీవితుడయ్యాడు. కాబట్టే రక్తదానం అన్ని దానాల్లో గొప్పది. ఒక జీవికి తిరిగి ప్రాణం పోసే శక్తి దానికి ఉంది. ప్రతి మనిషి జీవితంలో ఒక్కసారైనా రక్తదానం చేయడం అవసరం

అని పెద్దలు చెబుతారు. రెడ్ క్రాస్ సంస్థ, కొన్ని స్వచ్ఛంద సంస్థలు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి, రక్తాన్ని సేకరించి, శుద్ధి చేసి అవసరమైన రోగులకు సకాలంలో ఉపయోగపడేటట్లు చేస్తున్నాయి. ఈ విషయాన్ని విద్యార్థులమైన మనం తెలుసుకుని ఆచరించాలని, ఇతరులకు కూడా ఈ అంశాలను విపులంగా తెలిపి ఈ మహా యజ్ఞంలో పాల్గొనాలని మీకు ఈ లేఖ రాస్తున్నాను. ఇంతే సంగతులు.

ఇట్లు,
నీ స్నేహితుడు,
రాకేష్, పదవ తరగతి,
ఎం. బి. డి. పాఠశాల,
హైదరాబాద్.

చేరవలసిన చిరునామా
టి. రవి,
S/o టి రామారావు,
పదవ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, అనంతపురం,పిన్ కోడ్.

3. కింది రచనా ప్రక్రియలలో <u>ఒకదానికి</u> **80** నుండి **100** పదాలలో జవాబు రాయండి. **1X4 = 04**

<u>i. దినచర్య</u>

| |
|---|
| **తేదీ రాసినందుకు** ½ **మార్కు**; **సమయం రాసినందుకు** ½ **మార్కు**; **విషయ విస్తరణ**, **సరళమైన భాష**, **విరామ చిహ్నాలు**, **వాక్యాల కూర్పు**, **అంశానికి తగిన భావప్రకటన** 3 **మార్కులు**; **మొత్తం** 4 **మార్కులు** |

తేదీ 8.10.2020,
సమయం. రాత్రి 9.30 గం...
ఈరోజు నా జీవితంలో ఒక అపూర్వమైన రోజుగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే పర్యావరణ పరిరక్షణకై నేను, రాజు చాలా కష్టపడి తయారు చేసిన నమూనా రాష్ట్రస్థాయిలో జరిగిన విజ్ఞాన ప్రదర్శనలో ప్రదర్శించడానికి ఎంపికయింది. ప్రథమ బహుమతిని సాధించి పెట్టింది. రవీంద్రభారతిలో ప్రముఖుల సమక్షంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం చాలా చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. అమ్మానాన్నల ప్రశంసలతో పాటు బంధుమిత్రుల ప్రశంసలు అందుకోవడం ఒక అపూర్వ జ్ఞాపకంగా జీవితాంతం ఉండిపోతుంది.
నేను ఇంకా ఇలాగే నా పరిశోధనలు కొనసాగించి ఒక శాస్త్రవేత్తగా మారాలనే కోరిక. నా కోరిక నెరవేరుతుందని ఆశిస్తున్నా.

<u>**లేదా /**</u>OR

<u>ii.వార్తారచన (అన్ని ఆధారాలను తప్పనిసరిగా ఉపయోగించాలి.)</u>

| |
|---|
| **ఊరు పేరు**, **తేదీ రాసినందుకు** ½ **మార్కు**; **శీర్షిక రాసినందుకు** ½ **మార్కు**; **విషయానికి**, **వ్యక్తీకరణకు** 3 **మార్కులు**; **మొత్తం** 4 **మార్కులు** **సూచన : ఇచ్చిన ఆధారాలను అన్నింటినీ ఖచ్చితంగా ఉపయోగించాలి** |

## విద్యార్థిని చూపిన తెగువ

గద్వాల్, అక్టోబర్ 20. 'నమస్తే తెలంగాణ',
"నేను సైతం "అంటూ చిన్నారి చేతులు ఆపన్న హస్తాలు గా మారాయి.

గద్వాల్ లోని "గీతాంజలి" పబ్లిక్ స్కూల్ లో పదవతరగతి చదువుతున్న మధూలిక అనే విద్యార్థిని నేటి ఉదయం రామారావు నగర్ నాలుగు రోడ్ల కూడలిలో ఒక అద్భుతాన్ని సృష్టించింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఒక వ్యక్తి పైన ఉన్నట్టుండి కరెంటు స్తంభం విరిగిపడడంతో తలకు దెబ్బతగిలి నెత్తురోడుతూ కిందపడిపోయాడు. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయిన జనం చుట్టూ గుంపుగా చేరారు. సంఘటనను అందరు తమ సెల్ ఫోన్లలో రికార్డు చేస్తూ ఉన్నారు. కానీ అతనికి సహాయపడేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

ఆ దారి వెంట వెళ్తున్న మధూలిక అనే విద్యార్థిని ఆ వ్యక్తిని అలా చూస్తూ ఉండలేక పోయింది. వెంటనే తన సెల్ ఫోన్ నుండి 108 కి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలిపింది. కొద్ది నిమిషాలలో అంబులెన్స్ రావడము ,

ఆ వ్యక్తిని దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించడం జరిగిపోయాయి. ఈ హడావిడిలో పాఠశాలకు సమయం మించిపోయింది. బడికి ఆలస్యంగా వెళ్లినందుకు ప్రిన్సిపాల్ గారు పిలిపించారు. విషయం తెలిసి ఆమె చూపిన తెగువను అభినందించారు.
ఈ సంఘటన ఎందరో విద్యార్థులకు స్ఫూర్తి దాయకం. సభ్య సమాజానికి ఒక కను విప్పు.

## Section – C విభాగము - ఇ

4. ఈ క్రింది వ్యాకరణంలో(4) నాలుగు సంధి కార్యాలకు జవాబులు రాయండి. **4X1 = 04**

   i. (B) పుంప్వాదేశ సంధి – 1 మార్కు
   ii. (B) శత్రువు వలె వచ్చి చేరేది - 1 మార్కు
   iii. (D) పైవన్నీ - 1 మార్కు
   iv. (B) కాలుసేతులు - 1 మార్కు

5. ఈ క్రింది పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, క్రింది ప్రశ్నలలో ఏవైనా (4)నాలుగింటికి జవాబులు గుర్తించి రాయండి. **4X1 = 04**

**నాలుగు వైపులన్ జలధి నాల్కలు సాచుచు కూరుచుండె క**

i.(B) 1 నుండి 10 – 1 మార్కు
ii.(A) ఉత్పలమాల – 1 మార్కు
iii.(A) నజభజజర– 1 మార్కు
iv.(C) విరామము,విరతి,విశ్రాంతి – 1 మార్కు

6.ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా (4) నాలుగింటికి సమాసాలు గుర్తించి రాయండి **4X1 = 04**

i. (D) బహుబ్రీహి – 1 మార్కు
ii. D) స్వాగతము మరియు గౌరవము – 1 మార్కు
iii. (C) షడ్భుజాలు – 1 మార్కు
iv. (C) బహుబ్రీహి – 1 మార్కు

7. ఈ క్రింది వాటిలో (4) నాలుగింటికి అడిగిన విధంగా అలంకారాలు గుర్తించండి **4X1 = 04**

i. (B) ఉపమాన ఉపమేయములకు మనోహరమైన పోలిక – 1 మార్కు
ii. (A) ఆ యేనుగు నడుస్తున్నకొండ వలె ఉన్నది – 1 మార్కు
iii. (C) యథాసంఖ్యాలంకారం – 1 మార్కు
iv. (A) ప్రసిద్ధ వస్తువు – 1 మార్కు

8.ఈ కింది రెండింటికి పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 =04**

i. C) స్నేహితులు, మిత్రులు, నెచ్చెలులు – 2మా
ii. D) పైవన్నీ – 2మా

9. ఈ కింది వానిలో రెండింటికి జాతీయాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

i. D) అ, ఆ లు సరైనవి -2మా
ii) A) భారతదేశం ఆరునూరైనా శత్రువులకు తల వంచదు -2మా

10.ఈ కింది వానిలో రెండు సామెతలను గురించి జవాబు పత్రంలో రాయండి. **2X2 = 04**

i. B) ఎద్దుపుండు కాకికి ముద్దు -2మా
ii) A) ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్లు -2మా

11.ఈ కింది వానిలో రెండు ప్రక్రియలను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2X1 = 02**

i. D సంపాదకీయ వ్యాసం
ii. B భాషావ్యాసం

12. కింద ఇవ్వబడిన పరిచిత పద్యాంశం మరియు పరిచిత గద్యాంశముల నుండి ఒకదానిని స్వీకరించి, దాని కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

ఈ క్రింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి

**4X1 = 04**

i. C) అ మరియు ఆ – 1 మార్కు
ii. (D) పైవన్నీ – 1 మార్కు
iii. (C) సంస్కరణలు ప్రవేశపెట్టడం – 1 మార్కు
iv. (A) స్వేచ్ఛాస్వాతంత్ర్యాల విలువ తెలిసినది – 1 మార్కు

(లేదా)

ఈ క్రింది పద్యము చదివి,అర్థం చేసుకుని,దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి **4X1 = 04**

i. (D) గురువుగారి పాదాలకు – 1 మార్కు
ii. (C) దానగుణం – 1 మార్కు
iii. (A) సురభిమల్లా నీతి వాచస్పతీ – 1 మార్కు
iv. D) సంపదలు – 1 మార్కు

## <u>పార్టు - బి</u>

## <u>Section – D విభాగము – ఈ</u>

13. కింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> సంగ్రహంగా జవాబులు రాయండి. **2 X 2 = 04**

పద్యభాగ ప్రశ్నలు (నాలుగు ఇవ్వబడ్డాయి. రెండు వ్రాయాలి.)

1) నగరజీవికి తీరిక దక్కదు. కోరిక చిక్కదు అనే కవితా పంక్తులలోని వాస్తవం...

- నగరాలలో ఉద్యోగాలు చేసేవారు పెందలాడే బయలుదేరి దూరంగా ఉండే తమ కార్యాలయాలకు ఉరుకులు పరుగులు పెడుతూ చేరుకుంటారు. ట్రాఫిక్ జామ్ వల్ల బయలు దేరవలసిన వేళ తొందరే, ఇంటికి తిరిగి వచ్చే వేళ ఆలస్యం.
- అలాగే నగరాలలో పని చేసే కూలీలకు కూడా పని దొరికే ప్రాంతానికి వెళ్ళడానికి, రావడానికి చాలా సమయం పడుతుంది. అందుచేత నగరవాసులకు తీరిక చిక్కదు.
- ఎంత కష్టపడినా నగరంలో అన్ని వస్తువుల ఖరీదులు ఎక్కువే కనుక చాలీచాలని జీతాలతో కోరికలు తీరడం కష్టం.

2) "మిత్రుడు మంచి పుస్తకం వలె మంచి దారి చూపుతాడు" ఎలాగంటే.

- మంచి పుస్తకాలు మనిషికి మంచి దారిని చూపిస్తాయి. సుభాషితాలు, నీతి శతకాలు మనిషి చెయ్యవలసిన పనులను, చేయకూడని పనులను బోధిస్తాయి.
- రామాయణం, భారతం, భాగవతం వంటి ఇతిహాసాలు మనుషులకు మార్గదర్శకంగా ఉండి ఉత్తమ పురుషునిగా తీర్చిదిద్దుతాయి.
- అలాగే మంచి మిత్రుడు మంచి పుస్తకము వలె మిక్కిలి నేర్పుతో హితాన్ని బోధిస్తాడు. మనకు ఆపదలు వచ్చినపుడు, ఎటూ పాలుపోనపుడూ మంచి మిత్రుడు మనకు కర్తవ్యాన్ని, అకర్తవ్యాన్ని బోధిస్తాడు. చక్కని సలహాలను సూచిస్తాడు. అందుకే మంచి మిత్రుడు పుస్తకము వలె మంచి దారి చూపుతాడని చెప్పవచ్చు.

3) హాలికునకు కావలసిన వసతి సౌకర్యాలు ఏ విధంగా ఉంటె అతను సంతృప్తి చెందుతాడంటే

- హాలికుడంటే రైతు. రైతు మంచి పంటలు పండించాలంటే అతనికి మంచి పొలం, దానిలో చల్లడానికి మేలురకమైన విత్తనాలు, నీటి వసతి ఇలా అన్నీ ఒకేచోట లభిస్తే హాలికుడు తృప్తి చెందుతాడు.
- దీనికి తోడు మంచి ఎరువులు, మురుగు నీరు దిగే సదుపాయం, పొలంలో పని చేసేందుకు చౌకగా కూలీలు దొరికితే రైతు తృప్తి చెందుతాడు .
- పండిన పంటను అమ్ముకునేందుకు మార్కెట్ సదుపాయం కూడా ఉంటే, అతడు మరింత బాగా తృప్తి చెందుతాడు.

4) పూజకు సత్యం, దయ, ఏకాగ్రత అనే పుష్పాలు అవసరమైనట్లే చదువు విషయంలో అవసరమైనవి.

- పూజకు సత్యం, దయ, ఏకాగ్రత వలె చదువుకు మంచి గురువు, పుస్తకాలు, శ్రద్ధ, మంచి పట్టుదల, ఏకాగ్రత అవసరం.

- చదువు బాగా రావాలంటే శ్రద్ధగా పాఠాలు చెప్పే విద్యావేత్త ఐన గురువు దొరకాలి .ఆ గురువు మనసు విప్పి శిష్యుడికి రహస్యాలు చెప్పేవాడై ఉండాలి .శిష్యుడు కూడా చదువు పట్ల శ్రద్ధ పట్టుదల కలిగి క్రమశిక్షణతో చదువుకోవాలి.
- చదవడంతో పాటు పాఠాలను కంఠస్థం చేయాలి .విషయాలను పునశ్చరణ చేయాలి . విద్యార్థికి ఏకాగ్రత ఉండాలి .నిరంతర గ్రంథ పఠనం అవసరం .అప్పుడే చదువులో రాణిస్తాడు.

14. కింది ప్రశ్నలలో రెండింటికి సంగ్రహంగా జవాబు రాయండి. **2X2 = 04**

కింది ప్రశ్నలలో <u>రెండింటికి</u> సంగ్రహంగా జవాబులు రాయండి.

గద్య భాగము సంక్షిప్త ప్రశ్నలు (మూడు ఇవ్వబడ్డాయి. రెండు వ్రాయవలెను)

1) సంపాదకీయాలు పత్రికల్లో ఎందుకు రాస్తారంటే
   - ప్రజలు అభిప్రాయాలు వారికే వ్యాఖ్యానించి చూపి, మార్గ నిర్దేశం చేసేందుకు, సమస్యలపై స్పందించేలా నిర్మాణాత్మకంగా ఆలోచింప జేసేందుకు సంపాదకీయం రాస్తారు.
   - తక్షణ సమస్యలపై, సంఘటనలపై చేసే పరిశోధన, ఆలోచనల వ్యాఖ్యానం సంపాదకీయం.
   - సమాజ చైతన్యానికి ఉపయోగపడతాయి.

2) "తెలంగాణము ఈజిప్ట్ వలె ప్రపంచపు అంగడి" అనడానికి కారణాలు:
   - గోలకొండ పట్టణములో వర్తక ప్రముఖులు విదేశాలతో వర్తకము చేస్తూ కుబేరులతో సమంగా ఉండేవారు.
   - వజ్రాలకు పుట్టినిల్లు, అన్ని వస్తువులు ఇక్కడ లభించేవి కనుక విదేశాల నుండి వచ్చే సరుకులు బందరు ఓడరేవు ద్వారా గోలకొండ కు వచ్చేవి.
   - ఇబ్రహీం కులీ కుతుబ్ షా కాలంలో తుర్కిస్తాన్, అరేబియా, పారశీకం మొదలగు దేశాల నుండి వర్తకులు వచ్చి వ్యాపారాలు చేసేవారు. అందుకే తెలంగాణము ఈజిప్ట్ వలె ప్రపంచపు అంగడి గా గుర్తింపు పొందింది.

3) సామల సదాశివ గారి రచనా శైలి, ప్రశంస.
   - సహృదయ విమర్శకుడు. రచనలో భాష సహజ సుందరంగా, సరళంగా, ముచ్చట్ల రూపంలో మనసుకు హత్తుకుంటుంది. మాండలిక భాష హృదయానికి దగ్గరగా ఉంటుంది.
   - వ్యాస శైలి సూటిగా, స్పష్టంగా, నిర్దిష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉంటుంది.

15.కింది ప్రశ్నలలో <u>ఒకదానికి</u> విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1. మనవరాలు మాటలు విని తాతయ్య అబ్బుర పడడానికి కారణం:
   - సామల సదాశివ గారి మనవరాళ్లకు తెలుగు రాదు. హిందీలో నుండి కొన్ని మాటలు అనువదించుకుని తెలుగులో మాట్లాడతారు.

- లావణ్య 'తాత ఇగ పటు నీ పాను జర్దా డబ్బీ' అని ప్రాంతీయ భాషలో మాట్లాడింది. వరంగల్  ప్రాంతీయ భాష మనుమరాలికి పట్టుబడి నందుకు తాతయ్య అబ్బురపడ్డాడు.

2. సంపాదకీయాలు సమకాలీన అంశాలను ప్రతిబింబిస్తాయి:
   - సంపాదకీయాలు సమకాలీన అంశాలను వ్యాఖ్యాని స్తాయి. విశ్లేషిస్తాయి.
   - ఆయా అంశాల ప్రాధాన్యతను బట్టి వివరిస్తాయి. చరిత్రలో దాని ప్రాధాన్యతను విడమరచి చెబుతాయి.
   - ప్రజల ఆకాంక్షలకు, ఆలోచనలకు దగ్గరగా ఉండే విధంగా సంపాదకీయాలు ఉంటాయి.
   - సంపాదకీయాలు చదివితే పత్రికల యొక్క అభిప్రాయం, ప్రాముఖ్యం తెలిసేలా ఉంటాయి.
   - సమకాలీన అంశం గురించి సమగ్రంగా తెలుసుకోవాలంటే తప్పనిసరిగా సంపాదకీయాలు చదవాలి.

**16.** కింది ప్రశ్నలలో ఒకదానికి విపులంగా జవాబు రాయండి. **1X4 = 04**

1. శతక పద్యాలలో నీతులు నిత్యజీవితంలో ఎలా ఉపయోగపడతాయి అంటే
   - నరరూప రాక్షసుల లక్షణాలను భీమకవి వేణుగోపాల శతకంలో చెప్పాడు. అవి చదివితే అటువంటి లక్షణాలను విడిచిపెట్టి మంచిగా నడుచుకోవచ్చు. అటువంటి రాక్షసలక్షణాలు కలవారిని దూరంగా ఉంచవచ్చు.
   - మంచి మిత్రుడు లక్షణాలు శతక పద్యాల ద్వారా తెలుసుకుని, మంచి మిత్రులను సంపాదించుకుని, జీవితంలో సుఖపడవచ్చు.
   - విశ్వనాథేశ్వర శతకంలో చెప్పిన విషయం గ్రహించి మనం దేశభక్తిని పెంచుకోవచ్చు. త్యాగ బుద్ధితో, ప్రజల దైన్య స్థితిని తొలగించవచ్చు.
   - నరసింహ శతకంలో పద్యం చదివి, మంచి లక్షణాలను అలవరచుకోవచ్చు. దేవ మాన్యాలు అపహరించకుండ, మంచి వారిని మోసం చేయకుండా ఉండవచ్చు.
   - భగవంతుని పూజకు సత్యం, దయ, ఏకాగ్రత ముఖ్యమని గ్రహించి దైవభక్తితో జీవించవచ్చు.
   - రాజాశ్రయం అనవసరం అన్న ధూర్జటి పద్యం చదివి రాజకీయ నాయకుల వెంట తిరగడం మానేసి హాయిగా,  స్వేచ్ఛగా బ్రతకవచ్చు.
2. "సిరి మూట గట్టుకొని పోవడం జాలిరే "అనడంలో బలిచక్రవర్తి ఆంతర్యం:
   - పూర్వం ఎందరో రాజులు ఉన్నారు. వారికి రాజ్యాలు ఉన్నాయి. వారు ధన, ధాన్య సంపదలన్నీ కూడబెట్టారు. తమ ధనరాశులను చూసుకుని మురిసిపోయారు. గర్వించారు. అహంకారంతో విర్రవీగారు. కానీ వారు చనిపోయినప్పుడు, పరలోకానికి వెళుతూ, తాము సంపాదించిన ధనాన్ని మూటకట్టుకుని తమ వెంట తీసుకుని వెళ్లలేకపోయారు.
   - పురాణ పురుషులైన శిబి చక్రవర్తి వంటి దాతలు యాచకుల కోరికలను తీర్చి, అపారమైన కీర్తిప్రతిష్టలను పొందారు. వారి గొప్పతనాన్ని గురించి ఈ నాటికీ ప్రజలు కథలుగా చెప్పుకుంటూ ఉంటారు. వారు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు.

- కనుక సంపదలు శాశ్వతం కాదని, మానవులు సంపాదించిన కీర్తి ప్రతిష్ఠలే శాశ్వతంగా నిలుస్తాయని, తాను ఆ బాటనే అనుసరిస్తానని చెప్పడమే బలిచక్రవర్తి మాటల్లోని ఆంతర్యం.

17. కింది పద్యాలలో ఒకదానికి అన్వయక్రమంలో ప్రతిపదార్థాలు రాయండి **1X6 = 06**

**i. ఊరూరం జనులెల్ల......**

| | | |
|---|---|---|
| శ్రీకాళహస్తి + ఈశ్వరా ! | = | శ్రీకాళహస్తి క్షేత్రంలో వెలసిన ఓ ఈశ్వరా! |
| ఊరు + ఊరన్ | = | ప్రతి గ్రామంలోను |
| జనులు + ఎల్లన్ | = | ప్రజలందరూ |
| భిక్షము+ ఇడరు+ ఓ | = | అడిగితే భిక్షము పెట్టరా? |
| ఉండన్ | = | నివసించడానికి |
| గుహల్ | = | కొండగుహలు |
| కల్గవు + ఓ | = | లేకున్నవా? |
| చీర + అనీకము | = | అసంఖ్యాక మైన చీరలు |
| వీధులన్ | = | రాచవీధులలో (అంగడిలో) |
| దొరకదు + ఓ | = | దొరకకపోదు కదా! |
| శీత | = | చల్లనైన |
| అమృత | = | తియ్యనైన(అమృతంవంటి) |
| స్వచ్ఛ | = | నిర్మలమైన (స్వఛ్ఛమైన) |
| వాః పూరంబులు | = | నీటి ప్రవాహములు |
| ఏఱులన్ | = | సెలయేళ్ళలో, ఏరులలో |
| పాఱదు + ఓ | = | ప్రవహించుట లేదా? |
| తపసులన్ | = | తపస్సుచేసికొనే మునులను |
| ప్రోవంగన్ | = | రక్షించడానికి |
| నీవు | = | నీవు |
| ఓపవు + ఓ | = | సిద్ధంగా లేవా? |
| జనుల్ | = | ప్రజలందరూ |
| రాజులన్ | = | రాజులను |
| చేరన్ | = | ఆశ్రయించడానికి |
| పోవుదురు + ఏల | = | ఎందుకు వెడతారో కదా! |

**<u>లేదా / OR</u>**

**ii. వేద పురాణ శాస్త్ర........ ఘల్లు ఘల్లనన్.**

| | | |
|---|---|---|
| వేద | = | వేదముల యందు |
| పురాణ | = | పురాణముల యందు |
| శాస్త్ర | = | శాస్త్రములయందు ప్రతిపాదించబడిన |
| పదవీ | = | మార్గమునకు |
| నదవీయసియైన (న+దవీయసి+ఐన) | = | మిక్కిలి దూరమునందు లేని (అనగా దగ్గరగా నున్న) (వేద పురాణ ధర్మ మార్గాన్ని అనుసరిస్తున్న) |
| పెద్ద ముత్తైదువ | = | పెద్దదైన పురంధ్రి |
| కాశికానగర | = | కాశికా నగరము అనెడి |
| హాటక పీఠ | = | స్వర్ణపీఠము యొక్క |
| శిఖా | = | శిఖరమందు |
| అధిరూఢ | = | అధిరోహించియున్న |
| అయ్యాదిమ శక్తి (ఆ + ఆదిమ శక్తి) | = | ఆ ఆది శక్తి స్వరూపిణి (పార్వతి) |
| హస్తసంజ్ఞ | = | చేతి సంజ్ఞ యందు వెల్లడి యవుతున్న |
| ఆదర | = | ఆదరముతో కూడిన |
| లీలన్ | = | విలాసముతో |
| రత్న | = | రత్నములతో |
| ఖచిత | = | పొదుగబడిన (కూడిన) |
| ఆభరణంబులు | = | నగలు |
| ఘల్లు ఘల్లునన్ | = | గల్లు గల్లుమని శబ్దము చేస్తుండగా |
| సంయమివరా | = | ఓ మునీశ్వరా ! |
| ఇటురమ్ము+అని | = | ఇలా రమ్మని ( ఇటు వైపు రమ్మని) |
| పిల్చెన్ | = | పిలిచింది |

18.కింది ఉపవాచక ప్రశ్నలలో <u>రెండింటికి</u> విపులంగా జవాబు రాయండి **2X4=08**

i. వాలిసుగ్రీవుల విరోధానికి కారణం.....

- వాలి, సుగ్రీవులు వానరులు. వీరు అన్నదమ్ములు. అందులో వాలి పెద్ద వాడు. గొప్ప బలశాలి. తండ్రి తరువాత వాలి కిష్కింధకు రాజయ్యాడు. మాయావి అనే రాక్షసుడు

వాలిని యుద్ధానికి పిలిచాడు. వాలి సుగ్రీవులు మాయావి వెంటబడ్డారు. మాయావి గుహలో ప్రవేశించాడు. వాలి సుగ్రీవుని గుహ ద్వారం వద్ద ఉండమని చెప్పి తాను గుహలోకి వెళ్లి మాయావితో యుద్ధం చేశాడు.

- సంవత్సరం తర్వాత గుహలోంచి రక్తం బయటకు వచ్చింది. మాయావి అరుపులు వినిపించాయి. దానితో వాలి చనిపోయాడని భావించి, సుగ్రీవుడు బిల ద్వారం మూసి, కిష్కింధకు వచ్చాడు. మంత్రులు సుగ్రీవుడిని రాజును చేశారు. తరువాత వాలి వచ్చి, సుగ్రీవుని పై కోపించి, సుగ్రీవుడిని తరిమి, అతని భార్య రుమను అపహరించాడు.
- అప్పటినుండి వాలి భయంతో, సుగ్రీవుడు ఋష్యమూక పర్వతం పై నివసించ సాగాడు.

ii. సీతారాముల కళ్యాణ వృత్తాంతం......

- విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో జనకమహారాజు యజ్ఞం చేస్తున్నాడని, అక్కడ ఒక మహా ధనస్సు ఉందని చెప్పి వారిని తీసుకొని మిథిలా నగరానికి బయల్దేరాడు. దారిలో మహర్షి రామలక్ష్మణులకు రఘు వంశాన్ని గురించి, గంగ వృత్తాంతాన్ని గురించి చెప్పాడు. భగీరథ వృత్తాంతం చెప్పాడు.
- మిధిలా నగర సమీపంలో వారు గౌతమ మహర్షి ఆశ్రమం చూశారు. రాముడు మహర్షి ఆదేశంపై గౌతమ ఆశ్రమంలో కాలుమోపి అహల్యకు శాప విముక్తిని కలిగించాడు.
- మిథిలలో జనకమహారాజు వీరిని ఆదరించాడు. జనకుడు రామలక్ష్మణులను ఆహ్వానించాడు. విశ్వామిత్రుడు జనకుని తో "వీరు దశరథ పుత్రులు రామలక్ష్మణులు. శివధనుస్సును చూద్దామని వచ్చారు. చూపించు శుభం కలుగుతుంది" అని చెప్పాడు. జనకుడు శివధనస్సు చరిత్రను వివరించి, తన కూతురు సీత నాగటి చాలులో దొరికిందని, ఆ సీతను శివధనస్సు ఎక్కుపెట్టగల వీరుని కి ఇచ్చి వివాహం చేస్తానని చెప్పాడు.
- విశ్వామిత్రుడు శివధనస్సును తెప్పించమన్నాడు.
- ఐదువేల మంది కలిసి శివధనస్సు ఉన్న పెట్టెను సభ లోకి తెచ్చారు. రాముడు పట్టుకోగానే శివధనస్సు వంగింది. నారి ఎక్కుపెట్టగా ఆ ధనుస్సు పెద్ద ధ్వని చేస్తూ విరిగింది.
- జనకుడు సీతారాములకు పెండ్లి చేయడానికి సిద్ధం అయ్యాడు. దశరథునికి కబురు పెట్టాడు. అయోధ్య నుండి అందరూ వచ్చారు. జనకుడు తన కుమార్తెలు సీతా, ఊర్మిళలను రామలక్ష్మణులకు, తన తమ్ముడు కుశధ్వజుడు కుమార్తెలు మాండవిని, శృతకీర్తిని భరత శత్రుఘ్నులకు ఇచ్చి పెండ్లి చేశాడు.

iii. హనుమంతుడు - సీతాన్వేషణ:

- హనుమంతుడు దేవతలకు నమస్కరించి తన శరీరాన్ని పెంచాడు. చేతులను నడుము మీద ఉంచి, తోకను విదిల్చి, సీతను చూసి వస్తానని చెప్పి అంతరిక్షంలోకి ఎగిరాడు. సముద్రుని కోరికపై సహాయం చేయడానికి వచ్చిన మైనాకుని చేతితో తాకి ముందుకు సాగాడు.
- లంకకు చేరాడు. లంకిణిని జయించాడు. లంక లోకి ప్రవేశించాడు. రాక్షస భవనాలన్నీ వెతికాడు. రావణుడి భార్య మండోదరి ని చూసి సీత అని భ్రమ పడ్డాడు. తర్వాత ఆమె సీత కాదని నిశ్చయించాడు.
- అశోక వనానికి వెళ్ళాడు. శింశుపా వృక్షాన్ని ఎక్కాడు.

- దానికింద మలిన వస్త్రాలు ధరించిన ఒక స్త్రీ ని చూసాడు. ఆమె సీత అయి ఉంటుందని నిశ్చయించాడు.
- మరునాడు హనుమంతుడు రామ కథను గానం చేశాడు. సీత చెట్టుమీద హనుమను చూసి ఆశ్చర్య పడింది. హనుమ చెట్టుదిగి ఆ స్త్రీని "నీవెవరు? నీవు సీత అయితే నీకు శుభం అవుతుంది" అన్నాడు. తన పేరు సీత అని ఆ స్త్రీ చెప్పింది. ఈ విధముగా హనుమంతుడు సీతమ్మవారిని అన్వేషించాడు.

s

iv. రాముడు వానర సైన్యంతో లంకను చేరిన వృత్తాంతం....

- విభీషణుడు ధర్మం విడిచిన రావణుని విడిచిపెట్టి, తన నలుగురు అనుచరులతో రామలక్ష్మణులు ఉన్నచోటకు చేరాడు. విభీషణుడు రాముని శరణు కోరగా, రాముడు అంగీకరించాడు. రాముడు రావణుని చంపి విభీషణుని రాజుగా చేస్తానని ప్రమాణం చేశాడు. ఆ పనిలో రామునికి తాను సహాయం చేస్తానని విభీషణుడు అన్నాడు. రాముని ఆదేశం మేరకు లక్ష్మణుడు విభీషణుని లంకకు పట్టాభిషిక్తుడిని చేసాడు. సముద్రుడిని ప్రార్థిస్తే సముద్రాన్ని దాటగలవని విభీషణుడు రామునికి సలహా చెప్పాడు.
- శ్రీరాముడు సముద్రుడిని ఉపాసించాడు. మూడు రోజులైనా, సముద్రుడు ప్రసన్నుడు కాలేదు. రాముడు బ్రహ్మాస్త్రాన్ని స్మరించాడు. సముద్రుడు పరుగు పెట్టాడు. లంక కు వెళ్లడానికి దారి ఇస్తానని సముద్రుడు చెప్పాడు. రాముడు తాను ఎక్కుపెట్టిన అస్త్రం వ్యర్థం కాకుండా, పాపాత్ములు ఉండే, "ద్రుమకుల్యం " పై ప్రయోగించాడు. నలుడు సేతువు నిర్మాణానికి తగినవాడని సముద్రుడు చెప్పాడు. సేతువును భరిస్తానని సముద్రుడు మాట ఇచ్చాడు.
- రాముడు సేతువు నిర్మాణానికి శ్రీకారం చుట్టాడు. వానరులు వృక్షాలు తెచ్చి సముద్రంలో పడవేశారు. వంద యోజనాల పొడవు, 10 యోజనాల వెడల్పు గల సేతువు పది రోజుల్లో కట్టబడింది. రామలక్ష్మణులు సుగ్రీవులు ముందు నడుస్తున్నారు. సైన్యం వారి వెంట నడిచింది. వానరులు కొందరు సముద్రంలో దూకి ఈదుకుంటూ వచ్చారు.
- ఈ విధంగా రాముడు సుగ్రీవుడు మొదలైన వానర నాయకులతో లంకా నగరానికి చేరాడు.

((((()))))